# నివాస్ న్యూస్
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 307 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.28.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను


నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు ఉమ్మడి విశాఖ జిల్లాలో పాఠశాలలకు సెలవు

### ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అధికారుల నిర్ణయం




**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

సీఎం చంద్రబాబు నాయుడు షెడ్యూల్27.02.2025 ఉదయం 9 గంటలకు నివాసం నుంచి బయలుదేరి ఉండవల్లిలోని గాదె రామయ్య సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్ కు చేరుకుంటారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకుంటారు. అనంతరం 9.20 కి ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

ములుగు జిల్లా కొత్త గూడ మండలం గుండం గ్రామంలో గురువారం రోజున శివరాత్రి వేడుకల సందర్భంగా శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న చిన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి లోకి తీసుకువస్తాం అని భక్తులకు ఇబ్బందులూ లేకుండా చేస్తామని మంత్రి అన్నారు ల ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రూ.78వేలు సబ్సిడీ సూర్యఘర్' అమలుకు ఏపీ అనుమతి ?!

### ఎస్సీ ఎస్టీలకు కు సబ్సిడీ?!



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

ఆంధ్రా కేంద్రం ప్రారంభించిన పీఎం సూర్యఘర్ పథకాన్ని ఏపీలో అమలుకు పరిపాలనా అనుమతులిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. రాష్ట్రంలో 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిస్కంలను ఆదేశించింది. 3కి.వా ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు రూ. 1.45లక్షల ఖర్చుయితే అందులో కేంద్రం రూ. 78వేలు సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన మొత్తాన్ని రుణంగా సమకూరుస్తుంది. భారతీయ జనతా పార్టీ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ అమలాపురం :533201

## శివరాత్రి రోజున ప్రారంభమవుతున్న మహా భక్తి ఛానెల్ శక్తిగా మారాలి

### మహాన్యూస్ ఆధ్వర్యంలో శివోహం, మహా భక్తి ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**




అమరావతిః శివుడికి అత్యంత ఇష్టమైన మహాశివరాత్రి రోజున ప్రారంభమవుతున్న మహా భక్తి ఛానెల్ శక్తిగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. మహాన్యూస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కాజ సమీపంలోని శ్రీ దశావతార టెంపుల్ గ్రౌండ్స్ లో నిర్వహించిన శివోహం, మహా భక్తి ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహా భక్తి టీవీ సాంగ్ ను ఆవిష్కరించారు. ఉపనిషత్తుల సారాంశాన్ని తెలిపే వెబ్ సైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. అందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు. మహాశివరాత్రి రోజున మహా భక్తి ఛానెల్ ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమానికి వచ్చిన నిరంజనీ పీఠాధీశ్వర్ స్వామీజీ శ్రీశ్రీశ్రీ మహా మండలేశ్వర్ క్కెలాసానంద గిరిజా మహారాజ్ కి భక్తి పూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. శ్రీశ్రీశ్రీ మహామండలేశ్వర్ క్కెలాసానంద గిరిజా మహారాజ్ ని ఇక్కడ ఇలా కలుసుకోవడం, ఆయన ఆశీర్వాదం తీసుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. బాబు, అరెస్ట్ తర్వాత నా ఆలోచన మారింది. శివుడిపై భక్తి పెరిగింది. రాముడిలానే కాదు.. అప్పుడప్పుడు శివుడిలా మారాలి. శివుడి గురించి తెలుసుకొని నేను ఎన్నో విషయాలు ఫాలో అవుతున్నాను. నేను రోజు సమావేశాలు పెట్టుకునే రూమ్ లో కూడా శివుడి విగ్రహం ఉంటుంది. ప్రతి రోజూ శివుడ్ని పూజిస్తాను. శివుడ్ని తలచుకున్నా, అయన విగ్రహాన్ని చూసినా నాకు ధైర్యం వస్తుంది. నేను యువగళం పాదయాత్ర మొదలుపెట్టినప్పుడు నడవలేడు అంటూ అనేక విమర్శలు చేశారు. నేను శివ భక్తుడిని. 226 రోజులు..3,132 కిలోమీటర్లు నన్ను శివుడే నడిపించాడు. సత్యం..శివం..సుందరం. శుభాలను ఇచ్చేవాడు ..శివుడు. అందరికీ సంతోషాన్ని పంచేవాడు శివుడు. మానవత్వం...శివతత్వం. విషాన్ని మింగి అందరికీ అమృతం పంచిన ఆది దేవుడు శివుడు. ధ్యానం.మౌనం..జ్ఞానం..తప్ప వేరే అలంకారాలు వుండవు. భక్తి తప్ప మరే కానుకలు అక్కరలేదు. కోరిన కోర్కెలు తీర్చే భోళా శంకరుడు. అర్ధ నారీశ్వరుడు రూపంలో మహిళల గొప్పతనం, మహిళల్ని గౌరవించాలని మనకు నేర్పింది శివుడని అన్నారు. ఒక సామాన్య జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించి నేడు మహా గ్రూప్ ఛానెళ్లకు మేనేజింగ్ డైరెక్టరుగా ఎదిగిన మారెళ్ల వంశీకృష్ణ ని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. మహా కుంభమేళా ఆఖరి రోజున, మహా శివరాత్రి పర్వదినాన మొదలైన మహా భక్తి ఛానెల్ హిందూ ధర్మాన్ని కాపాడటానికి కృషి చేయాలన్నారు. ఛానెల్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 50 లక్షల డాలర్లకు అమెరికా గోల్డ్ కార్డ్ వీసా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

శాశ్వత పౌరసత్వం కోరుకునే వారికి అమెరికా అధ్యక్షుడు కొత్త ఆఫర్ ప్రకటించారు. 50 లక్షలడాలర్లు (రూ. 43.5 కోట్లు) చెల్లిస్తే గోల్డ్ కార్డ్ వీసా పొందొచ్చు.

## 3.25 లక్షల కోట్ల అంచనాలతో రేపే బడ్జెట్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

వ్యవసాయ బడ్జెట్ రూ. 50వేల కోట్లు దాటే చాన్స్. మహిళా శిశు సంక్షేమానికి ప్రాధాన్యత. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సబ్ ప్లాన్. అమరావతి, పోలవరానికి భారీ కేటాయింపులు. సూపర్ సిక్స్.. కేంద్ర ప్రాయోజిత పథకాల పునరుద్ధరణ. విద్య, వైద్యం, గృహ నిర్మాణమే లక్ష్యాలు. శుక్రవారం శాసనసభ లో సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా వ్యవసాయ బడ్జెట్.

## మరింత వేగాన్ని పెంచినా టన్నెల్ ఆపరేషన్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గంలో సహాయ క చర్యలు నేటితో ఆరవ రోజు కొనసాగుతున్నాయి, ఎస్ ఎల్ బి సి టన్నెల్లో నీటి తోడకము చాలెంజిగా మారింది నిమిషానికి 5వేల లీటర్ల సి పేజ్ నీటి తోడకం తో పాటు లోపల బురద కోరుకపోతుండడంతో రిస్కు పనులు మరింత క్లిష్టంగా మారాయి. ఆర్మీ నేవీ,ఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్ డి ఆర్ ఎఫ్,జి ఎస్ ఎల్, సింగరేణి, ర్యాట్ హెూల్, పలు రిస్క్ బృందాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నాయి. సొరంగంలో చిక్కుకున్న 8మందిని బయటకు తెచ్చేందుకు రెండు రోజుల కార్యచరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభు త్వం సిద్ధం చేసింది. రెస్క్యూ ఆపరే షన్లకు అడ్డంకిగా నిలిచిన టన్నల్ బోరింగ్ మిషన్ అవశేషా లు, నీరు, బురద, పూడి కను తొలగించి ప్రమాద స్థలానికి చేరుకోవాలని నిర్ణయించింది. సొరంగంలో చిక్కుకున్న 8మంది జాడను కనిపెట్ట డమే లక్ష్యంగా ఆపరేషన్ నిర్వహించనుంది. 14 కిలోమీటర్ల సొరంగంలో 11.5 కిలోమీటర్ల వరకు ఎలాంటి అటంకాలు లేవు. లోకో ట్రైన్‌ను వినియోగిం చుకోవచ్చు. ఆ తర్వాత రెండుమూడు అడుగుల వరకూ నీరు నిండి ఉంటోంది. ఇది లోకో ట్రైన్ ప్రయాణానికి అడ్డం కిగా మారుతోంది. అందుకే వేగంగా డీవాటరింగ్ చేసి నీటిని తొలగించాలని అధికారులు నిర్ణయించారు. ఆ తర్వాత సహాయక చర్యలకు అంతరాయం కలిగిస్తున్న అంశం టన్నల్ బోరింగ్ మిషన్ అవశే షాలు. 14వ కిలోమీటర్ వద్ద పెద్ద ఎత్తున మట్టి కుప్పకూలడం, సెగ్మెంట్లు కుంగిపోవడం, వరద ఉధృతి అధికంగా ఉండటంతో టన్నల్



బోరింగ్ మిషన్ వెనక భాగం అర కిలోమీటర్ వరకు కొట్టుకు వచ్చింది.సుమారు 15 అడుగుల ఎత్తులో పూడిక టీబీఎం పూర్తిగా దెబ్బతిని దాన్ని అవశేషాలు సొరంగం నిండా నిండిపోయాయి. అక్కడి నుంచి ముందుకు సాగాలంటే పక్కనున్న పైపులు, కన్వేయర్ బెల్ట్ ఆధారంగా చేసుకుని సహాయక బృందాలు ముందుకు వెళ్తున్నాయి. అలా కాకుండా టీబీఎం వెనక భాగాన్నంతా గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో కట్ చేసి వేరు చేయాలని నిర్ణయించారు. కొట్టుకు వచ్చిన టీబీఎం తుక్కు భాగాల్లోనూ సొరంగంలో చిక్కుకున్న వారి జాడ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. టీబీఎం అవశేషాలను వెలికి తీస్తే ఇక మిగిలింది 100 మీటర్ల వరకూ పేరుకుపోయిన బురద, చివరి 40మీటర్ల ప్రాంతంలో సుమారు 15-20 అడుగుల ఎత్తులో పేరుకుపోయిన పూడిక.

(మిగతా 4 లో)

## శివరాత్రి వేడుకల్లో స్వామివారి రథాన్ని లాగిన మంత్రి లోకేశ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో జరిగిన శివరాత్రి వేడుకల్లో భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ జరిగిన రథోత్సవంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి రథం వద్ద మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ తర్వాత భక్తులతో కలిసి 200 మీటర్ల దూరం రథాన్ని లాగారు.



# మక్తల్.పట్టణంలో ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి

## నివాళి అర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడిన యోధుడు అజాద్అని,ఆయన చూపినబాటలో ప్రతి ఒక్కరూ నడవాలని,ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆత్మకూరు భూ కబ్జాపై నిరసనగా సిపిఐ దీక్ష



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా ఆత్మకూర్ మండలం. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కొనసాగిస్తాం. కే విజయ రాములు సిపిఐ జిల్లా కార్యదర్శి. పట్టణం మున్సిపాలిటీలోని బాబా కాలనీ టీఎన్జీవో భవన్ పక్కల 20 ఫీట్ల రోడ్డు కు అడ్డంగా నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా దౌర్జన్యంగా మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు భూ కబ్జాకు పాల్పడి రెండు షాపుల నిర్మాణం ఆపాలని.న్యాయబద్ధంగా చట్ట ప్రకారం మున్సిపల్ కమిషనర్ .టీపీవో . జిల్లా కలెక్టర్ కి.విన్నపించిన అక్రమ నిర్మాణం ఆపడం లేదు.ఆపడానికి ప్రయత్నించిన దౌర్జన్యంగా దాడికి పాల్గొంటున్నారు.అందుకు ప్రధానంగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ .. టి పి ఓ నిర్లక్ష్య కారణమే తప్ప మరొకటి కాదన్నారు.ఇలాంటి నిర్లక్ష్యపు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ పట్టణంలో అనేక వెంచర్లలో 10% భూములను భూ కబ్జాదారులు ఇప్పటికే కబ్జా చేశారని అన్నారు.అందుకు సంబంధించి ఆర్.టి. ఎల్. ఆక్ట్ ప్రకారం అడిగిన కమిషనర్ స్పందించడం లేదు.వివరాలు ఇవ్వడం లేదన్నారు.అందుకు ఆత్మకూరు పట్టణ ప్రజలు.వ్యాపారస్తులు.యువకులు.మేధావులు.న్యాయవాదులు.అందరూ ఆలోచించాలని కోరారు ఈ భూకబ్జాదారులకు వ్యతిరేకంగా కలిసొచ్చే వామపక్ష పార్టీలు.లౌకిక శక్తులు .ప్రజాసంఘాలు.దళిత సంఘాలు .స్వచ్ఛందంగా కలిసి వచ్చి మద్దతునిస్తూ ఈ పోరాటాన్ని కొనసాగించడం కోసం సహకరించాలని కోరినారు.ఈ కార్యక్రమం అక్రమ నిర్మాణం ఆపే వరకు మరియు 10% భూములు వివరాలు ఇచ్చేవరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కామ్రేడ్ అబ్రహం.భాస్కర్ శ్యాంసుందర్.రవీందర్.నరసింహ శెట్టి ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్.స్టాలిన్.విహార్.శేఖర్.రాంచందర్ .లక్ష్మీనారాయణ.సౌలు బాలస్వామి. ఆర్ఎన్ కుమార్ .మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే గీత, కృష్ణవేణి,పద్మ,మాసమ్మ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి రాకుండా సేవ చేస్తా కేశినేని క్లారిటీ !



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ పి బ్రవరి 27

బీజేపీలో చేరబోతున్నారని అందుకే అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని జరుగుతున్న ప్రచారంపై మాజీ ఎంపీ కేశినేని నాని క్లారిటీ ఇచ్చారు. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని గతంలో చేసిన ప్రకటనలో ఇప్పటికీ మార్పు లేదని.. దానికే కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. అదే సమయంలో ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలే అవసరం లేదని తాను నమ్ముతానన్నారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ప్రజలకు తాను అందుబాటులో ఉంటానని.. వారి కోసం తన ప్రజా సేవ కొనసాగుతుందన్నారు. కుల, మత , రాజకీయాలకు భిన్నంగా విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు తన సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనికి రాజకీయంతో.. రాజకీయ పార్టీలతో సంబంధం ఉండదన్నారు. ప్రస్తుతం మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా బేస్ లెస్ అని వాటిని నమ్మవద్దని కోరారు. తనకు సాధ్యమైనంతగా విజయవాడ అభివృద్ధికి ప్రయత్నం చేయడమే తన భవిష్యత్ కార్యాచరణ అని స్పష్టం చేశారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. తన కమిటీ మెంట్ ను ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. కేశినేని నాని ఇప్పటికైతే ఏ రాజకీయ పార్టీలోనూ చేరడం లేదని చెప్పారు. కానీ ప్రజాసేవ పేరుతో ఆయన ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. రేపటి రోజున ప్రజలంతా తనను మళ్లీ రాజకీయంగా యాక్టివ్ కావాలని కోరుకుంటున్నారని చెప్పి ఆయన ఏదో ఓ పార్టీలో చేరే అవకాశం ఉంది. అందు కోసమే ఆయన ఈ తరహా గ్రౌండ్ ప్రిపరేషన్ అని సులువుగానె అర్థం చేసుకోవచ్చు.

# పాముకాటుకు గురై బాలుడు మృతి...



నివాస్ న్యూస్ నారాయణఖేడ్:

నిజాంపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పాముకాటుకు బాలుడు మృతి చెందాడు. కొత్తపల్లి గ్రామానికి చెందిన కుర్మా విట్టల్ కొడుకు కుర్మా హనుమంతు (16) గురువారం ఉదయం తమ వ్యవసాయ క్షేత్రానికి నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో చూసుకోకుండా నాగు పాము పై అడుగు వేయడంతో పాము కాటు వేసింది. గ్రామంలో సుమారు రెండు గంటలు పాముకాటు నాటువైద్యం చేసిన పరిస్థితి విషయమించడంతో నారాయణఖేడ్ లో ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా హనుమంతు మృతి చెందారు. కుర్మా తల్లి పార్వతమ్మ, తండ్రి విటల్ ఒకే ఒక కుమారుడు, అక్క భవాని ఉన్నారు. నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. కొడుకు మరణించడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# 1962 వెటర్నరీ అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఈఎంఆర్ఐ అధికారి భాగేష్ మిశ్రా



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేటజిల్లా:మక్తల్ మరియు నారాయణపేట.జిల్లా జీవీకే ఈఎంఆర్ఐ 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ లు నారాయణపేట జిల్లాకు సంబంధించిన నారాయణపేట మరియు మక్తల్ అంబులెన్స్ లను స్టేట్ 1962 ప్రాజెక్టు హెడ్ డాక్టర్ బగిష్ మిశ్రా "ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ పరికరాలు,వాటి పని తీరు అదే విధంగా మందులు, రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్ వచ్చిన వెంటనే 1962 సిబ్బంది తక్షణమే స్పందించి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు జిల్లాలో ప్రతిఅంబులెన్స్ 10ట్రిప్పులుఅదే విధంగా 20 పైన జంతువులకి వైద్య సేవ చేస్తున్నట్టు పేర్కొన్నారుజిల్లా ప్రజలకు తెలియజేయడమేమనగా మీ పశువులకు వైద్య సహాయం కోసం 1962 సమాచారం అందించినచో ,మా మొబైల్ వెటర్నరీ1962 అంబులెన్స్ సిబ్బంది,మీ దగ్గరికి వచ్చి, మీ మీ పశువులకు తగిన మందులు ఛత్రచికిత్సలు చేస్తారని, ప్రజలు అందరూ కూడా వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ రవి,ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్,డాక్టర్ వైష్ణవి ,మురళీ, పరావేట్ చంద్ర శేఖర్ , హెల్పేర్ వెంకట్ నారాయణ,శివ,కెప్టెన్ అశోక్,మహబూబ్ పాల్గొన్నారు

# కాకతీయ పురస్కారం అందుకున్న విశ్వామిత్ర చౌహాన్

## భద్రాద్రి వాసి విశ్వామిత్ర చౌహాన్ కు అరుదైన అవార్డు



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఇండస్ ఫౌండేషన్ వారు మహాశివరాత్రి సందర్భంగా హన్మకొండ హయగ్రీవచారి గ్రౌండ్ లో నిర్వహించిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు. వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ ప్రతిరోజు మొక్కలు నాటుతున్నందుకు గాను ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ కు కాకతీయ పురస్కారంతో సత్కరించారు.ఇటీవల విశ్వామిత్ర చౌహాన్ ఇంగ్లాండ్ వేదికగా ఉన్న అత్యంత ప్రతిష్టాత్మకమైన వండర్ బుక్ ఆఫ్ రికార్డులో కూడ చోటు దక్కించుకోవడం గమనార్హం . ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న చిన్నారికి కాకతీయ పురస్కారం నా చేతుల మీదుగా ఇవ్వడం నిజంగా గర్వంగా ఉందని అన్నారు పర్యావరణం రక్షింపబడితేనే సమస్త జీవులు రక్షింపబడతాయని చిన్నారిని ఆదర్శంగా చేసుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాజీ మంత్రులు దయాకర్ రావు సత్యవతి రాథోడ్ మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాఘవ రావు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన తెలంగాణరాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క





ములుగు తాడ్వాయ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27

గురువారంరోజు తాడ్వాయి మండలం లోని కామారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొర్నిబెల్లి రాఘవ రావు నిన్న గుండెపోటు తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఘవ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# భక్తులు కోరిన కోర్కెలు తక్షణమే తీర్చే అపార భగీరథుడు అర్ధనారీశ్వరుడుయోగా గురువు దేవాడ ఈశ్వర రెడ్డి!





విశాఖపట్నం, నివాస్ న్యూస్,ఫిబ్రవరి 27

ఆపదలో కొట్టుమిట్టాడుతున్న తన నిజమైన భక్తులు కోరిన కోర్కెలను తక్షణమే నెరవేర్చే అపార భగీరథుడు గంగా గౌరీ సచ్చీలుడు,ఉమా మహేశ్వరుడని, అంతేకాకుండా సర్వ జగద్రక్షకులైన శ్రీశ్రీశ్రీ అర్ధనారీశ్వరుని నిష్కల్మషమైన మనస్సుతో కొలి చిన వారికి నిత్యం కొంగు బంగారమై బాసిలే దయార్ద్ర హృదయులు శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వరులని యోగా గురువు దేవాడ ఈశ్వర రెడ్డి భక్తులకు వినమ్ర పూర్వకంగా తెలియజేశారు, గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)75వ వార్డు పరిధిలో ఉన్న నెల్లిముక్కు మేజర్ పంచాయతీ గ్రామంలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర కంచి కామాక్షి గణపతి ఆలయంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ముద్దుర్తి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు కొత్తలంక మృత్యుంజయ శర్మ స్వీయ పర్యవేక్షణలో అర్చకులు బాదంపూడి వీర వెంకట సత్యనారాయణ మూర్తి,పాపారావు,తదితర పండితులు మహాశివరాత్రి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని అర్ధరాత్రి పన్నెండున్నర గంటల నుంచి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి కనుల పండువగా మహా రుద్రాభిషేకం,పంచామృతాభిషేకములతో పాటు విభూతి చందనం క్షీరాభిషేకాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది,ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథిగా యోగా గురువు దేవాడ ఈశ్వర రెడ్డి,పద్మలత దంపతులు హాజరై శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు,అనంతరం భక్తులను ఉద్దేశించి యోగా గురువు ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ దయా సవరూపులైన మహాశివుని దివ్యాశీస్సులతో ప్రజలందరూ సంపూర్ణ భక్తులందరికీ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని భక్తుల హర్షధ్వానాల మధ్య వినమ్రపూర్వకంగా తెలియజేశారు,మహత్తరమైన ఈ వేడుకలో నెల్లిముక్కు మేజర్ గ్రామ పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారి ఆలయం డైరెక్టర్ గొందేశి అప్పలరెడ్డి,కారపురెడ్డి నరసింహ రెడ్డి(కేఎన్ రెడ్డి)కోశాధికారి పిట్ట కుంచ్చారావు,శ్రీశ్రీశ్రీ సీతారామ ఆలయ కమిటీ అధ్యక్షులు నీలాపు శ్రీనివాస రెడ్డి(ఫీరయ్య శ్రీను),స్టీల్ ఏఐటీయూసీ సీనియర్ నేతలు వెంపాడ గోవింద రెడ్డి,ధర్మాల అప్పలరెడ్డి,సీనియర్ పాత్రికేయులు కృష్ణమూర్తి,ప్రముఖ న్యాయవాది,టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి బసా అప్పలరెడ్డి,వైయస్సార్సీపీ సీనియర్ నేత దేవాడ శ్యామ్ రెడ్డి,శ్యామల దంపతులు,మాజీ సైనికులు వెంపాడ రెడ్డి,పాల అప్పారావు,ఆలయ కమిటీ ప్రతినిధులు ముద్దుర్తి అప్పలరాజు,కణితి అప్పలరాజు,ద్వారపూడి గురునాథ రావు,ముద్దుర్తి సాంబశివరావు,పిట్ట గురునాథరెడ్డి,ముద్దుర్తి శ్రీనివాస రావు,పుట్ట కృష్ణ,ముద్దుర్తి రాము,వీ ప్రసాద్,నీలాపు పరదేశి,నీలాపు అప్పన్న రెడ్డి,నీలాపు అప్పలరెడ్డి,పాల అప్పలరెడ్డి,నీలాపు శ్రీనివాస రెడ్డి,వానపల్లి ప్రసాదరావు,గొందేశి రమణారెడ్డి,నీలాపు అప్పలరెడ్డి (ఎన్ఐ),ముత్తైదువులు,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,భక్తులు,ఆలయ కమిటీ ప్రతినిధులు,సభ్యులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

# ప్రతీ ఒక్కరు పార్టీ అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేయాలి లోకల్ హీరోమాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి!



గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27

డాక్టర్.వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రంలో నివసిస్తున్న పేద బడుగు బలహీన అట్టడుగు మద్యతరగతి వర్గాల ప్రజల ఉన్నతికి అహర్నిశలు అనిర్వచనీయమైన రీతిలో విశేషమైన సేవలను అందించిన జన హృదయ విజేత,మాట తప్పని మడమతిప్పని మహోన్నత వ్యక్తి,సుపరిపాలన దక్షులు,దైవాంశ సంభూతులు,వైయస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశాయాలకు అణుగుణంగా పార్టీ శ్రేణులు విస్తృతమైన సేవలను అందించాలని వైయస్సార్సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్,"లోకల్ హీరో"మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు,గాజువాక నియోజకవర్గంలో ఉన్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)74వ వార్డులోనున్న పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్"లోకల్ హీరో"తిప్పల నాగిరెడ్డి స్వగృహంలో వైయస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దుగ్గపు దాలప్పలు ఆధ్వర్యంలో జీవీఎంసీ 87వ వార్డుకు చెందిన వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతొ ఘనంగా సత్కరించి మహా శివరాత్రిలను శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని"లోకల్ హీరో"తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ ఐకమత్యంతో కష్టపడి పని చేయాలని,రానున్న రోజుల్లో పేద ప్రజలకు మరింత మంచి జరిగేలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా మనం అహర్నిశలు కష్టపడాలని,అంతేకాకుండా కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరినీ గుర్తించి వారికి తగిన ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో బోండా గోవిందరాజులు,ముద్దపు మురళీమోహన్,మళ్ళ నూరిబాబు,నబ్బువరపు ఈశ్వరరావు,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్, సీఐ

నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట :గురువారం జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ అన్నారు. నియోజక వర్గం కేంద్రంఅయిన అశ్వారావుపేటఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ కేంద్రాన్ని ఆర్.ఐ పద్మావతి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నియోజక వర్గంలో 6 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు.పీవో లు,ఏపీవో లకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లు ఉండవు.బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్.





**సంగారెడ్డి,ఫిబ్రవరి 27,నివాస్ న్యూస్ ..**

..ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సైడ్ మెదక్, కరీంనగర్ ,నిజామా బాద్, ఆదిలాబాద్, గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశాల,జోగిపేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బిఎల్వోలద్వారా ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వికలాంగులకు పోలింగ్ కేంద్రాల్లో కి వెళ్లేందుకు వీలుగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్ లు ఏర్పాటు చేయడంతో పాటు వీల్ చైర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 40 పోలింగ్ కేంద్రాలు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మొత్తం 600 మంది ఎన్నికల సిబ్బందితో పోలింగ్ ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు ఈ ఎన్నికల్లో 2690 మంది ఓటర్లు టీచర్స్ ఎమ్మెల్సీ కోసం 25652 మంది ఓటర్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం జిల్లాలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన పల్లా శ్రీనివాసరావు

**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల గాజువాక నియోజక వర్గ పరిధిలోని 64,72,73,74,75,76 వార్డులకు సంబంధించిన ఓటర్ల కోసం 75వ వార్డు పరిధిలో నడుపూరు హై స్కూల్ నందు ఓటింగ్ కేంద్రం ఏర్పాటు చేసారు వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి ఆధ్వర్యములో పోలింగ్ కోసం చేసిన ఏర్పాట్లను గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపి అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షించి కార్యక్రమములో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన నాయకులు , కార్యకర్తలను అభినందించారు ఈ కార్యక్రమములో టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, టీడీపీ,జన సేన నాయకులు నమ్మి అప్పారావు కోన చినఅప్పారావు, కొండబాబు, పెద్దాడ సోము నాయుడు, గోక్యాడ ముత్యాలు ఉగ్రం,రాజు,సుదర్శన్, జ్యోతి రెడ్డి ములకలపల్లి పెంటయ్య, గంట్యాడ పోలయ్య, శ్రీముసిరి శ్రీనివాసరావు, పెట్రారాజు, బాలు నాయుడు, హరి కృష్ణ,వెంకన్న, పెరుమాళ్,అప్పారావు,రమణ బాబు, గంటబ్బాయి, బస అప్పల రెడ్డి, ములకలపల్లి వంశీ, ప్రసన్న, సన్యాసమ్మ,సరోజినీ,పోలరాజు, సోము నాయుడు గంగరాజు, అప్పారావు, అప్పల నాయుడు, అప్పల స్వామి,గంగరాజు, రమణ, రాజు,రమణా,



కనక రాజు, గోవింద్,సన్నీ, చంటి, అప్పలరాజు, ఈశ్వరరావు, పీత రమణ, బొంగు రాజు, ఎమ్ఎన్ రాజు,పులిశ్రీరామరెడ్డి, నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4 గ్రామాల్లో పీ4 పైలెట్ ప్రాజెక్టు ఉగాదికి శ్రీకారం ఏపీ సీఎం చంద్రబాబు


**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 25**

అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీ4 కార్యక్రమాన్ని ఉగాది నుంచి శ్రీకారం చుడుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అంశాలపై నేడు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను 'సమృద్ధి బంధనమ్' కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టు గా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ది పొందుతాయి. ఈ కార్యక్రమంలో నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు. సమీక్షా కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్, ఇతర ఉన్నాధికారులు పాల్గొన్నారు.



# వైభవ పెతంగా శివపార్వతుల కల్యాణోత్సవం





సంగారెడ్డి , ఫిబ్రవరి 27,నివాస్ న్యూస్.....మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఉన్న వీరభద్ర ఆలయంలో గురువారం శివ పార్వతుల కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాల నినాదాలతో శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు.కళ్యాణోత్సవ ఘట్టాలను భక్తులకు విశదీకరించి, శివపార్వతుల విభాహ మహోత్సవ మహిమాన్వితతను వివరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, పూజల్లో పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీజేపీ దుశ్చర్యలు..మోడీ ప్లెక్సీలు పెట్టి వివాదానికి ఆజ్యం

**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి: ఖమ్మం– నల్గొండ –వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అనవసర వివాదం సృష్టించింది. ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న రిక్కా బజార్ పోలింగ్ స్టేషన్ వద్ద మోడీ ప్లెక్సీలను ఏర్పాటు చేసి వివాదానికి తెరలిపింది. సజావుగా సాగుతున్న ఎన్నికల్లో లేని వివాదం సృష్టించేందుకు ప్రయత్నించిన బీజేపీ నాయకులను ఆ ప్లెక్సీలు తొలగించాల్సిందిగా టీఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రధాని ప్లెక్సీలు ఏర్పాటు చేయడంపై అభ్యంతరం చెప్పింది. గతంలో ఎన్నడూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో ఘర్షణ పూరిత వాతావరణం లేదు. కేవలం బీజేపీ దుందుడుకు చర్యలు వివాదానికి దారి తీయటంపై ఆ పార్టీకి ఓటర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. జిల్లాలో లేని ఉనికిని చాటుకోవాలనే బీజేపీ ప్రయత్నాలు బెడిసికొట్టాయనే వ్యాఖ్యలు వినిపించాయి.

# సర్వేశ్వరునికి ఎంతో ప్రీతికరమైనది మహాశివరాత్రి జాగరణ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణారెడ్డి!

**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

శ్రీ అర్ధనారీశ్వరునికి ఎంతో విశిష్టత కలిగినది ప్రీతికరమైనది మహాశివరాత్రి రోజున శివునికి ప్రియమైన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో రేయింబవళ్ళు రుద్రాభిషేకాలు గో క్షీరాభిషేకాలు పంచామృతాలతో చేసిన అభిషేకాలకు పరమేశ్వరుడు పార్వతీదేవికి ఎంతో సంతుష్టులవుతారని, అంతేకాకుండా మహాశివరాత్రి అంటే మనసునిండా హాయిని నింపుకుని శివనామస్మరణ వల్లే వేస్తూ రాత్రంతా జాగరణ ఉండి త్రికరణశుద్ధిగా ఉపవాసం ఆచరించే మహా పర్వదినమే మహాశివరాత్రి విశిష్టతని మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)75వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణారెడ్డి అన్నారు గాజువాక నియోజకవర్గంలోనున్న జీవీఎంసీ 75వ వార్డు పరిధిలో ఉన్న నెల్లిముక్కు గ్రామంలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర కంచి కామాక్షి గణపతి ఆలయంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దుర్తి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు కొత్తలంక మృత్యుంజయ శర్మ నేతృత్వంలో అర్చకులు బాదంపూడి వీర వెంకట సత్యనారాయణ మూర్తి,పాపారావు,తదితర పండితులు అఖండ మంత్రోచ్ఛారణల మధ్య రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజాము నాలుగు గంటల వరకు శ్రీ స్వామి వారికి మహా రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది,ఈ మహత్తరమైన వేడుకకు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణారెడ్డి,విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ ఉపాధ్యక్షులు,ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసితుల సంఘం సీనియర్ నాయకులు,నెల్లిముక్కు మేజర్ గ్రామ పంచాయతీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారి ఆలయం డైరెక్టర్ పులి వెంకటరమణారెడ్డి దంపతులు హాజరై శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు,అనంతరం భక్తులను ఉద్దేశించి సంయుక్తంగా మాట్లాడుతూ లోక కళ్యాణార్థం గరళాన్ని తన కంఠంలో దాచుకున్న గౌరీపతి సర్వలోకాలను సుభిక్షంగా కాపాడారని,అంతేకాకుండా మహాశివరాత్రి పర్వదినం రోజున లింగోద్భవం జరిగిందని. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని భక్తులు శివనామస్మరణతో జాగారం చేయడం జరుగుతుందని సర్వేశ్వరుని కృపాకటాక్షలను విపులంగా విశదీకరించారు,ఈ



మహత్తరమైన వేడుకలో ఉన్నత విద్యావేత్త,యువనేత పులి సురేష్ రెడ్డి(బాబీ),యోగా గురువు దేవాడ ఈశ్వరరావు రెడ్డి,శ్రీ దుర్గా సప్లయర్స్ అధినేత దూడ సింహాచల రెడ్డి,ప్రముఖ న్యాయవాది,టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి బసా అప్పలరెడ్డి,శ్రీశ్రీశ్రీ సీతారామ ఆలయ కమిటీ అధ్యక్షులు నీలాపు శ్రీనివాస రెడ్డి(ఫీరయ్య శ్రీను),స్టీల్ ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వెంపాడ గోవింద రెడ్డి,ధర్మాల అప్పలరెడ్డి,ఆలయ కమిటీ కోశాధికారి కణితి అప్పలరాజు,కమిటీ ప్రతినిధులు ముద్దుర్తి అప్పలరాజు,ద్వారపూడి గురునాథ రావు,ముద్దుర్తి సాంబశివరావు,ముద్దుర్తి శ్రీనివాస రావు,పుట్ట కృష్ణ,ముద్దుర్తి రాము,చెల్లూరి ఈశ్వరరావు,ముద్దుర్తి సాయి మణికంఠ,పూడి హరీష్,ముద్దుర్తి ప్రసాద్,వీ ప్రసాద్,కొమ్మోజి మహేశ్వర రావు,దూడ అనురాధ,దేవాడ వెంకట లక్ష్మీదేవి(దేవి),దేవాడ లక్ష్మీ,జ్యుడిషియల్ ఉన్నతోద్యోగి దూడ లక్ష్మీ(ఈశ్వరి),దేవాడ షర్మిల సాయిరెడ్డి,గౌందేశి వరలక్ష్మీ,కారపురెడ్డి పెంటమ్మ,గౌందేశి వరలక్ష్మీ(గోల్డ్),గౌందేశి పెంటయ్య రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయురాలు ధర్మాల ఆదిలక్ష్మి,ధర్మాల పైడిరెడ్డి,పిట్ట విజయ్ కుమార్ రెడ్డి,వానపల్లి ప్రసాదరావు,గౌందేశి రమణారెడ్డి,నీలాపు అప్పలరెడ్డి(ఎస్ ఐ),దేవాడ శ్యామ్ రెడ్డి,ముత్తైదువులు,మహిళలు,గృహిణులు యువతీ,యువకులు,భక్తులు,స్థానికప్రజలు,తదితరులు వందలాదిమంది పాల్గొన్న ఈ మహాశివరాత్రి వేడుకలో ఆలయ ప్రధానార్చకులు కొత్తలంక మృత్యుంజయ శర్మ ప్రతీ ఒక్కరి గోత్ర నామాలతో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి,శ్రీ స్వామి వారి మంగళకరమైన తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# సామ వారి నూతన వస్త్రాలంకరణ వేడుక మరియు మొదటి జన్మదినోత్సవ మహోత్సవానికి విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గురువారం అనగా ఈరోజున గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదుట ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు జరుగు సామ అశోక్ స్వాతి కుమార్తెలు రితన్య రెడ్డి, నూతన వస్త్రాలంకరణ మరియు ఆధ్య రెడ్డి, మొదటి జన్మదినోత్సవ మహోత్సవానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు




పాలడుగు వెంకటకృష్ణ, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జక్కు రణదీప్ గౌడ్, గౌంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి సమ్మి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వంశీ, పోసాని బుక్ అయ్యారు.తాజాగా వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు షాక్ ఇచ్చిన పోలీసులు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27**

మహిళతో అసభ్యకరంగా వీడియో కాల్ చేసిన కేసు మాధవ్ పై కేసు పెట్టిన వాసిరెడ్డి పద్మ విచారణకు హాజరు కావాలంటూ మాధవ్ కి నోటీసులు ఇచ్చిన సైబర్ క్రైమ్ పోలీసులు వైసీపీ కీలక నేతలకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేశ్ వంటి నేతలు కేసుల్లో బుక్ అయ్యారు. తాజాగా వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వంతు వచ్చినట్టుంది. వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అయిన మాధవ్ కు భారీ షాక్ తగిలింది. గోరంట్ల మాధవ్ ఒక మహిళతో వీడియో కాల్ లో అసభ్యకరంగా వ్యవహరించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ వ్యవహారంపై ఏపీ మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదయింది. 2024 నవంబర్ 2న మాధవ్ పై వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో. మాధవ్




ఇంటికి పోలీసులు వెళ్లారు. మార్చి 5న విచారణకు హాజరుకావాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. మాధవ్ పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఆయనపై బీఎన్ఎస్ సెక్షన్లు 72, 79 కింద కేసు బుక్ చేశారు. తమ ముందు విచారణకు హాజరై.వివరణ ఇవ్వాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు.

# రాజంపేటకు పోసాని కృష్ణమురళి తరలింపు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 27 ఏపీ సినీనటుడు పోసాని కృష్ణమురళిని పోలీసులు అన్నమయ్య జిల్లా రాజంపేటకు తరలిస్తున్నారు. రేపు రాజంపేట అడిషనల్ మెజిస్ట్రేట్ ఎదుట ఆయనను హాజరుపరచనున్నారు. వైసిపి హయాంలో ఎఫ్ డి సి ఛైర్మన్ హోదాలో పోసాని టిడిపి నేతలను అసభ్యంగా దూషించారని రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్లలో సెక్షన్ 196, 353(2), 111 8 23 సెక్షన్లు (5) నమోదయ్యాయి. కులాల పేరుతో దూషించారని, ప్రజల్లో వర్గ విభేదాలు సృష్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.



## అక్రమ చెరువులు తవ్వకాలు నిలుపుదల చేయాలి.




అల్లవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 :అల్లవరం మండలం కొమరగిరిపట్నం శివ ర సీతారాంపురం గ్రామంలో అక్రమ చెరువులు తవ్వకాలు నిలుపుదల చేయాలని అగ్నికులక్షత్రుల సంఘాలు పెద్దలు ఆరోపిస్తున్నారు. అగ్నికుల క్షేత్రాలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది అయితే కొందరు స్వార్ధపరులు ఆక్రమించుకుని అమ్మకాలు చేస్తున్నారని దానివల్ల మేము నష్టపోతామని ఆరోపిస్తున్నారు.అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని చెక్క సత్తిబాబు అంగడి శ్రీను తదితర నాయకులు కోరుతున్నారు.

## రాష్ట్ర టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడిగా కడలి



అమలాపురం /రాజోలు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 :రాష్ట్ర టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ పరిరక్షణ కమిటీ ఉపాధ్యక్షుడిగా రాజోలు కి చెందిన స్టైలో టైలర్ కడలి వెంకటరమణారావు ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పోగుల మల్లికార్జునరావు నుంచి ఉత్తర్వులు వచ్చాయి.రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడిగా వెంకటరమణారావు నియమించడంపై రాజోలు పట్టణ టైలర్ సంఘ సభ్యులు హర్ష వ్యక్తం చేశారు. గతంలో వెంకటరమణారావు రాజోలు పట్టణ టైలర్ సంఘ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. అలాగే ప్రస్తుతం ఆయన రాజోలు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర కమిటీలో రాజోలు సంఘ సభ్యుడైన రమణారావుకు ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల రాజోలు సంఘ అధ్యక్షులు గుబ్బల నరసింహస్వామి, కార్యదర్శి మామిడిశెట్టి సత్యనారాయణ, సంఘ నాయకులు పెచ్చెట్టి సత్యనారాయణ, మద్దుల త్రినాధరావు, కడియం సత్యనారాయణ, చింతపల్లి హరికృష్ణ కొండ సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేసి రమణారావుకు అభినందనలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాజోలు పట్టణ టైలర్స్ సంఘ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు పోగుల మల్లికార్జున రావు, బి ఎన్ ఎన్ సుబ్రమణ్యం లకు రమణారావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ డి ఏ అభ్యర్థి ఆలపాటి రాజా ని అఖండ మెజార్టీతో గెలిపించండి

### జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్



నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జరిగేటువంటి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి ఆలపాటి రాజాని అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా... 2024 ఎలక్షన్లో ఏ విధంగా కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడ్డారో అదేవిధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా జనసేన పార్టీ గురజాల నియోజవర్గ శ్రేణులను అభ్యర్థించడం జరిగింది,

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ, ప్రకాష్ లు...



మండపేట ఫిబ్రవరి 27 నివాస్ న్యూస్ ప్రతినిధి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండపేట ఏడిద రోడ్డు లో ఉన్న శ్రీ వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన 155 వ నెంబరు ఎన్నికల పోలింగ్ కేంద్రం లో ఆయన ఓటు వేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ గారు కూడా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు హక్కు ను యువత వినియోగించుకోవాలని సూచించారు.

## పంచారామ క్షేత్రంలోఅత్యంత వైభవంగా అమరేశ్వరుని కళ్యాణం



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పంచారామ క్షేత్రాల్లో ప్రథమ ఆరామమైన అమరావతి అమరేశ్వరునకు ఘనంగా ప్రారంభమైన పూజలు తెల్లవారుజామున నాలుగు గంటలకు బిందె తీర్థం తెచ్చి అభిషేక కార్యక్రమాలు చేపట్టిన ఆలయ అర్చక స్వాములు పంచామృత అభిషేకాల అనంతరం స్వామివారిని అత్యంత వైభవంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు,క్యూ లైన్లో బారులుతీరి దర్శనానికి వేచివున్న భక్తులు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇబ్బందులు లేకుండా చేశారు అధిక సంఖ్యలో కళ్యాణానికి వచ్చిన భక్తులకు వేడివేడి పాలు ,బాదంపాలు కొన్ని స్వచ్ఛంద సంస్థలు అధిక సంఖ్యలో వాటర్ ప్యాకెట్స్ పంచిపెట్టారు ఆలయ ఈవో సునీల్ కుమార్ కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూశారు

## అంగరంగ వైభవంగా బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి గ్రామోత్సవం



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపిన పిమ్మట అమరావతి పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవంఅంగరంగ వైభవంగా జరిపారు స్వామివారి గ్రామోత్సవం చూడటానికి భక్తులకు సంఖ్యలో వచ్చారు శివనామ స్వరంతో అమరావతి పురవీధులు మారుమోగాయి మార్గ మధ్యలో కొంత మంది భక్తులఅందరికీ ప్రసాదాలు మిఠాయిలు పంచి పెట్టారు గ్రామోత్సవం లో శివపార్వతుల వేషధారణలతో కళాకారులు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ జంగా




నివాస్ న్యూస్ ప్రతినిధిదాచేపల్లి టీటీడీబోర్డు సభ్యుడు,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గురువారందాచేపల్లిలో ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్నారు.స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ పోలింగ్ బూత్లో ఓటు వేశారు.అనంతరంఆయన మాట్లాడుతూ.పత్రిఒక్కరూతమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. కాగా పోలీసులు పోలింగ్ బూత్ వద్ద పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

## కట్టుదిట్టమైన ఏర్పట్ల మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు



కపిలేశ్వరపురం ఫిబ్రవరి 27 నివాస్ న్యూస్ ప్రతినిధి అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురం లో పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక ప్రారంభం అయ్యింది. మండల పరిషత్ కార్యాలయంలో ఒక పోలింగ్ కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని 19 గ్రామాల పరిధిలో 1679 మంది పట్టబద్రుల, ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వాహణాధికారిగా కపిలేశ్వరపురం తాసిల్దార్ చిన్నారావు, విధులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి రఘు వీర్,మండపేట రూరల్ సీ .ఐ పి .దొర రాజు, అంగర పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

మొదటి పేజీ తరువాయి

## మరింత వేగాన్ని పెంచినా టన్నెల్ ఆపరేషన్

ఈ పూడికను కూడా తొలగించి టీబీఎంకు చేరుకోవాలని సహాయక బృందాలు ప్రయత్నం చేస్తున్నాయి. ఈ మేరకు సమగ్ర ప్రణాళిక చేసుకున్నా మని, తక్షణం కార్యాచర ణను ప్రారంభించనున్నట్లు నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మేము నిర్ణయం తీసుకు న్నాం. ఇప్పుడు పూర్తిస్థాయి లో డీ వాటరింగ్ చేయడం జరుగుతుంది. ఇలా డీవాటరింగ్ చేసి టన్నెల్ బోరింగ్ మిషన్‌ను గ్యాస్ కట్టర్లను ఉపయోగించి కట్ చేసి తీసేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఆర్మీ, నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్ సర్వీసు వాళ్లను తీసుకొని రెస్క్యూ ఆపరేషన్ చేస్తాం. ఆ తర్వాత లోపల చిక్కుకున్న వాళ్లను బయటకు తీసు కొస్తాం. ఈ ఆపరేషన్? మొత్తం కేవలం రెండు రోజుల గడువులో పూర్తి చేస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దు :మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం బుధవారం ఎస్.ఎల్.బి.సి టన్నెల్‌ను సందర్శించి కొనసాగుతున్న సహాయక చర్యలపై ఆరాతీశారు.

8 మందిని రక్షించేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా అధికార యంత్రాంగం, కేంద్ర, రాష్ట ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు అహర్నిశలు కృషి చేస్తున్నాయని రాజగోపాల్ రెడ్డి అన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ ప్రొటీన్ దినోత్సవ "అవగాహన సదస్సు




అమలాపురం /కాకినాడ నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 :స్థానిక సత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ ప్రొటీన్ దినోత్సవం సందర్భం గా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 27న, జాతీయ ప్రోటీన్ దినోత్సవం ప్రజల దృష్టిని మరియు ప్రోటీన్ యొక్క ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహనను కలగచేయడానికి నిర్వహిస్తామని తెలిపారు. మొక్క మరియు జంతు ప్రోటీన్ యొక్క వివిధ వనరుల గురించి మరింత తెలుసుకోవడానికి కూడా ఇది మంచి రోజని,ప్రోటీన్ అనేది మానవ శరీరానికి అవసరమైన ఒక స్థూల పోషకం అని, ప్రోటీన్ యొక్క ప్రాథమిక విధి కండర ద్రవ్యరాశిని నిర్మించడంలో సహాయపడటం జీర్ణక్రియ మరియు రక్తం గడ్డకట్టడంలో సహాయపడే జీవరసాయన ప్రతిచర్యలకు కారణమవుతుందని కణజాలాలు మరియు అవయవాలు సులభతరం చేసే రసాయన దూతలుగా పనిచేస్తోందని కణాలు మరియు కణజాలాలకు నిర్మాణాన్ని అందిస్తుందని రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుందని రక్తప్రవాహంలో పోషకాలను రవాణా చేస్తుంది మరియు నిల్వ చేస్తుందని అన్నారు.కాకినాడ ఐడిఎ సిడిహెచ్ డా శ్రీవల్లి మాట్లాడుతూ"మన శరీర ఆరోగ్య సంరక్షణ కు కావల్సిన ప్రోటీన్లు,రోజూవారి మనం తీసుకునే ఆహారం లో ఉండేలా జాగ్రత్త పడాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సైదపేట, మునిమోక్షితకి అండగా నిలబడ్డ కావలి ఎమ్మెల్యే..



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి 10 లక్షల ఎల్ఓసి సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారునికి అందించిన..కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి. ఇటీ తీవ్ర అనారోగ్య పాల్కెన కావలి పట్టణానికి చెందిన సైదపేట,మునివోక్షిత అతి చిన్న వయసులో తలసేమీయాతో బాధపడుతూ ఇటీవలే చెన్నైలోని హాస్పిటల్ నందు అడ్మిట్ అవడం జరిగింది..– శస్త్రచికిత్స అవసరమని అక్కడి వైద్యులు సూచించడం జరిగింది. ఇందుకు 25 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలియజేశారు.– వీరు పేద కుటుంబానికి చెందిన వారు కాబట్టి అంత మొత్తం చెల్లించి వైద్యం చేయించుకునే స్తోమత లేక స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ని ఆశ్రయించడంతో ఎమ్మెల్యే త్వరితగతిన స్పందించి సీఎం సహాయ నిధికి అప్లై చేయించి ఎమ్మెల్యే చొరవతో వెను వెంటనే సహాయనిధి ద్వారా 10 లక్షల రూపాయలను మంజూరుచేయించడం జరిగింది.– అంతేకాకుండా కుటుంబ సభ్యులతో మాట్లాడి పాప యొక్క యోగక్షేమాలను తెలుసుకొని,వైద్యులతో మాట్లాడి ఆపరేషన్ విజయవంతం చేయాలని వైద్యులను కోరడం జరిగింది.– సీఎం చంద్రబాబు కి,ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కి,ధన్యవాదాలు కుటుంబ సభ్యులు. తెలియచేసారు.

## మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలో"ప్రధానమంత్రి అను సూచిత్ జాతి అభ్యుదయ యోజన" (పి ఎం ఏ జె ఏ వై ) పథకం ద్వారా ఎంపిక అయిన 16 మంది ఎస్సీ సోదర సోదరీమణులకు 35 లక్షల రూపాయల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడ్డ ఎస్సీ సోదర సోదరీమణులను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఆచరణలో నిరూపిస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి నాగరాజకుమారి, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి మండల నాయకులు కోవూరు ఇంతా మల్లారెడ్డి, ఇందుకూరు పేట బత్తుల హరికృష్ణ, బుచ్చి ఎంవి శేషయ్య, కొడవలూరు రావెళ్ల వీరేంద్రనాయుడు, బెజవాడ వంశి కృష్ణా రెడ్డి, విడవలూరు అడపాల శ్రీధర్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ పరిధిలోని వెలుగు సిసిలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల పోలింగ్ ప్రశాంతం

### 77.55 పోలింగ్ నమోదు.....ఆర్‌డీఓ శ్రీకర్ పోలింగ్ బూత్‌ల పరిశీలన





ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27. మండల కేంద్రమైన ఆలమూరులో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతత వాతావరణంలో 77.55 శాతం మేర పోలింగ్ జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, స్త్రీశక్తి భవనం, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈమూడు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు (పీఓ) వి.శివరామ్‌కుమార్, జిఎస్ఆర్ శాస్త్రి, కెవివి,సత్యనారాయణఆధ్వర్యంలో 12మంది అధికారులు, 36 మంది రెవెన్యూ, పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించారు. మండల వ్యాప్తంగా 1960 మంది ఓటర్లు ఉండగా 1520 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈసందర్భంగా కొత్తపేట ఆర్‌డీఓ పి.శ్రీకర్ మండలంలోనున్న మూడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులు,సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈఎన్నికల పక్రియలో మధ్యాహ్నం 12 గంటలకు 36.17 శాతం, రెండు గంటలకు 59.89 శాతం పోలింగ్ జరగగా 77.55 శాతం వద్ద ముగిసింది. తహసీల్దార్ కె.జె.ప్రకాస్‌బాబు, ఎస్సై ఎం,అశోక్, ఎంపీడీఓ ఏ రాజు ఏర్పాటులను పరివేక్షించారు.

## మాజీ జెడ్.పి.టి.సి గంగుమళ్ల కాశి అన్నపూర్ణ కు పితృ వియోగం



అయినవిల్లి, /ఉప్పలగుప్తం నివాస్ న్యూస్ ప్రతినిధి అయినవిల్లి మండలం మాజీ జెడ్.పి.టి.సి.శ్రీమతి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ తండ్రి గనిశెట్టి గోవిందరాజులు (83)ఈ ఉదయం పరమపదించారు. అమలాపురం యస్.కె.బి.ఆర్ కాలేజీలో బి.ఎ. ఆనర్స్ చదివిన గోవిందరాజులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అకౌంట్స్ జనరల్ ఆఫీస్ హైదరాబాద్ లో పనిచేశారు. దీర్ఘ కాలంగా హెూమియో, వాస్తు,విద్య, వివాహ సంబంధ విషయాలలో కోనసీమ వ్యాప్తంగా ఎందరో ప్రజలకు అందుబాటులో వుంటూ,ఉచిత సేవలు అందించారు. వీరికి భార్య, కూమార్తె (కాశీ అన్నపూర్ణ) వున్నారు. గురువారం ఉదయం వీరి భౌతిక కాయాన్ని స్వగృహం ఉప్పలగుప్తం మండలం నన్నవిల్లి గ్రామంలో పలువురు సందర్శించి నివాళు లర్పించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

## 'సుశీల నేత్రాలయ "వారి ఉచిత కంటి వైద్య శిబిరం

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి పట్టణం లో రామ్మూర్తి పేట లో కల షిర్డీ సాయి బాబా మందిరం లో మార్చి నెల 2 వ తేది ఆదివారం రోటరీ క్లబ్ కావలి వారి ఆధ్వర్యంలో "సుశీల నేత్రాలయ "వారి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని ఈ శిబిరం లో కంటి సభందించిన అన్ని వైద్య పరీక్షలు ఉచితం గా నిర్వహిస్తారని అవసరం అయినా వారికీ ఉచితం గా ఆరోగ్య శ్రీ కార్డు పై కంటి ఆపరేషన్లు చేస్తారని కావున ఈ అవకాశాన్ని కావలి డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కావలి రోటరీ క్లబ్ సభ్యులు ప్రాజెక్టు చైర్మన్ శ్రీ కే. మాధవ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి స్వర్ణలత, సెక్రటరీ మొగల్ సలీం బేగ్ ఒక ప్రకటన లో కోరారు.

## నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తా-మద్దిరాల



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి పట్టణంలో నాయి బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణుల సేవా సంఘం డైరెక్టర్ మద్దిరాల గంగాధరరావును గురువారం సాయంకాలం సన్మానించారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వారి సంక్షేమానికి ప్రభుత్వం నుంచి వర్తించేలా కృషి చేస్తానని మద్దిరాల గంగాధరరావు అన్నారు. తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రయోజకులుగా చేయాలని నాయి బ్రాహ్మణ తల్లిదండ్రులకు తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా అమరావతి పోలింగ్ బూతులను సందర్శించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధిపల్నాడు జిల్లాఅమరావతిమండలం అమరావతిలో ఈరోజు రామకృష్ణ హిందూ హైస్కూల్లో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అమరావతి మరియు అతను పెదకూరపాడు పోలింగ్ బూత్ లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈరోజు ఎమ్మెల్సీ ఓటు వేసి నందుకునాకు చాలా సంతోషంగా ఉందని నాయకులతో అన్నారు

## రైతు వరిగడ్డి వాము దగ్ధం

ఎటపాక,ఫిబ్రవరి 27, నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణ మొద్దుగూడెం గ్రామానికి చెందిన ముల్లి కన్నయ్య అనె పేద రైతు 5 కాశీ ఇ ఎకరాల గడ్డివాము ఇద్దరు తాగు భోతులు చేసిన పనికి పూర్తిగా దగ్ధం అయ్యింది దయచేసి తాగు భోతు మహారాజులకి మీరు తాగండి తాగి ఊగండీ కాని ఇలాంటి వెదవ పనులు చేయకండి దయచేసీ ప్లీజ్ ఏ ఒక్క తాగుబోతొడు చేసిన పనికి అందరికి మచ్చ తెచ్చిపెడతుంది. కనుక దయ చేసి ఇలాంటి వారిని అస్సలు ఎంకరేజ్ చేయొద్దు. ఇది వరకే ఒక ప్రకటన ఇచ్చియున్నాము . ఎవరు పట్టించు కోలే దు మీడియా మి త్రులు కూడ రాయలేదు. దయచేసి అదికారులు స్పందించి మా పొలంలొ ఇటువంటివి మరల పునరార్వంతం కాకుండా తగుచర్యలు తీసుకొ బస్సుగలరని రైతు ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు.

## ప్రమాదవశాత్తు నీటితొట్టిలో పడి చిన్నారి మృతి



నివాస్ న్యూస్ ప్రతినిధి రుద్రవరం : నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని రెడ్డిపల్లె గ్రామంలో నీటి తొట్టిలో పడి ఏడాది చిన్నారి మృతి చెందిన సంఘటన పలువురిని కన్నీరు తెప్పించింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన చిన్న రాయుడు, నీరజ దంపతులకు ఇద్దరు కుమారులు వీరిలో చిన్న కుమారుడు సూర్య(1) కు ఏడాది వయస్సు ఉంది.

## అంగరంగ వైభవంగా బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దివ్య రథోత్సవం



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపిన అనంతరం అమరావతి పురవీధుల్లో స్వామివారి దివ్య రథోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు స్వామివారి రథోత్సవం చూడటానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్వరంతో అమరావతి పురవీధులు మారుమోగా యి అనేక రకాల దేవతల వేషధారణలతో కళాకారులు రథోత్సవం లో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం డి.ఎస్.పి హనుమంతరావు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ఎలాంటి తోపులాటలు జరగకుండా 200 మంది పోలీసులతో పట్టుదలైన ఏర్పాటు చేశారు రథం లాగేటప్పుడు తోపులాటలు జరక్కుండా అమరాజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అచ్చయ్య ఎస్సైలు సిబ్బంది పకడ్బందీగా ఏర్పాటు చేశారు

## మెండుపాలేం శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలు....



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామంలో మెండుపాలెం గ్రామ దేవతైన శ్రీ పెద్దింట్లమ్మ ఆలయంలో ది. 2025 ఫిబ్రవరి 28, తేదీ నుండి ది. 2025 మార్చి 28 వరకు నెల రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ది. మార్చి 8 తేదిన శ్రీ గోకర్ణేశ్వరస్వామి, జలదుర్గ కళ్యాణం జరుగునని, ఈ జాతరలో సుమారు 4 లక్షల పైనే భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని, కోడి, మేకలను అమ్మవారికి నైవేద్యం సమర్పించి భుజిస్తారని, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు




నివాస్ న్యూస్ ప్రతినిధి కొల్లిపర : ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల పట్టభద్రులు ఎన్నికలు గురువారం నాడు కొల్లిపర మండలంలో ప్రశాంతంగా జరిగినవి. మూడు పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా 2581 ఓట్లు గాను 1889 ఓట్లు పోలైనవి అంటే73.18% ఓటింగ్ జరిగినది

## మానవత్వం చాటుకున్న పోలీస్ సిబ్బంది జగదీష్



అల్లవరం నివాస్ న్యూస్ ప్రతినిధి 27.02.2025 ఈరోజు అల్లవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఓటు వేయటానికి వచ్చిన వయోవృద్దున్ని తన కర్తవ్యం ను మానవత దృక్పదం తో చేతులు తో పట్టుకుని ఓటు వేవించిన అల్లవరం పోలీస్ సిబ్బంది జగదీష్. తన కర్తవ్యం ను నిర్వర్తించిన పోలీస్ సిబ్బంది జగదీష్ కు పలువురు గ్రాడ్యుయేట్స్ ఉద్యోగస్తులు అభినందనలు తెలిపారు

## వైభవంగా కోటి దీపోత్సవం.

### యిష్టకాంతేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఈదర చిన్నబాబు.



ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ, ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన వ్యాసమహాముని చే ప్రతిష్ట గాంచిన శ్రీ బాలత్రిపుర సుందరిదేవి సమేత శ్రీ యిష్టకాంతేశ్వర స్వామివారి ఆలయం వద్ద మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోటి దీపాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనికేరు తెలుగుదేశం పార్టీ పరిశీలకులు ఈదర చిన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ మర్యాదలతో కోటి దీపోత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సన్మానించారు. గత 20 సంవత్సరాలుగా నిర్విరామంగా కోటి దీపాల కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఈ సందర్భంగా వారు అభినందించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి 20 వేల రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. స్వామివారిని దర్శించుకునే భాగ్యం కల్పించిన గ్రామ పెద్దలకి, కోటి దీపోత్సవ కమిటీ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నామాల సత్తిబాబు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు,కోటి దీపోత్సవ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బోర్డు ఆఫ్ డైరెక్టర్ గా కసుకుర్తి అరుణశ్రీ ప్రమాణస్వీకారం





నివాస్ న్యూస్ ప్రతినిధి గుంటూరు: గుంటూరు జిల్లా పొన్నూరు మండలనికి చెందిన కసుకుర్తి అరుణశ్రీ ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ఫిల్మ్ (సినీ) / టివి వర్కర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఏఎంసి/జి ఎన్ టి/డాక్యుమెంట్/2024/4246 "బోర్డు ఆఫ్ డైరెక్టర్" గా ఎన్నికయినందున చాలా గర్వకారణంగా ఉందని కసుకుర్తి అరుణశ్రీ అన్నారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సినీ వర్కర్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం స్థానిక ఆనం కళాకేంద్రం రాజమహేంద్రవరంలో ఘనంగా జరిగిందన్నారు ఆమెతో పాటు డైరెక్టర్లుగా పలువురు ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సారధ్యంలో దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు ఆశీస్సులతో ఇది నెలకొల్పబడిందని ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ప్రముఖ సినీ హీరో బానుచందర్, నటుడు పిల్లా లక్ష్మీప్రసాద్, డిసిసిబి మాజీ అధ్యక్షుడు ఆకుల వీర్రాజు, శ్రీనివాస నాయుడు, కార్మిక బోర్డు ఆర్ రామమోహనరావు, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ కేశవరావు, పంతం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంతం కొండలరావు తదితరులు అతిథిలుగా పాల్గొన్నారని ఆంధ్ర ప్రదేశ్ లో సినీ పరిశ్రమకు ఎంతో అనువైనదని, ఈ ప్రాంతంలో షూటింగ్లు చేసేందుకు సినీ పరిశ్రమ ముందు వరుసలో ఉందని స్థానికులకు ఈ ప్రాంత కళాకారులకు,కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సినీ పరిశ్రమ సిద్ధంగా ఉందని అరుణ శ్రీ అన్నారు.

## ఘనంగా కుక్కుటేశ్వరుడి రథోత్సవం





నివాస్ న్యూస్ ప్రతినిధి పిఠాపురం ఫిబ్రవరి 27 : మహాశివరాత్రి పురస్కరించుకుని నిర్వహించే రథోత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆలయంలో నాకబలి, దండాడిరపు, దొంగలదోపు ఉత్సవములు నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకీ మీద ఏర్పాటు చేయగా స్థానిక పోలీసులు, భక్తులు, ఆలయ అధికారులు పల్లకీని తమ భుజాలపై మోస్తూ... ఊరేగింపుగా పురవీధుల గుండా స్థానిక శ్రీకుంతీ మాధవ స్వామి కోనేరు వద్దకు తీసుకువచ్చారు. అక్కడ సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో, పూల మాలలతో ఆలంకరించి రథోత్సవానికి ఏర్పాటు చేసిన రథంలోకి స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ట చేశారు. ఊరేగింపులో భాగంగా ఏర్పాటు చేసిన గరగనృత్యాలు, వివిధ రకాల వేషధారణలు, బ్యాండ్మేళం, బాజా భజంత్రిల నడుమ కన్నుల పండువగా ఊరేగింపు సాగింది. రథాలపేట కలెక్టర్ షన్మోహన్ సగిలి, జిల్లా ఎస్పి బిందు మాధవ్ ఆదేశాలతో, ఏఎస్పి దేవరాజ్ మనీష్ పాటిల్ నేతృత్వంలో పట్టణ సిఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు, ప్రత్యేక బలగాల మధ్య భారీ బందోబస్తు నడుమ స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన అశేష జనంతో ఉప్పాడ సెంటర్ కిక్కిరిసిపోయింది. ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన బాణాసంచా చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## పన్ను బకాయిదారులు వివరాలు నోటీసు బోర్డుల్లో ప్రదర్శన : కమీషనర్ నల్లనయ్య



విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటివరకు ఉన్న ఆస్తి పన్ను, ఖాళీ స్థలముల పన్నుల బకాయిదారుల వివరాలను విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం నందు అన్ని సచివాలయాల పరిధిలో నోటీసు బోర్డులలో పొందుపరుస్తున్నట్లు కమిషనర్ పల్లి నల్లనయ్య వెల్లడించారు. ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ కార్యదర్శి ఆదేశాల మేరకు అన్ని పురపాలక, నగరపాలక సంస్థ కార్యాలయాలలో బకాయిదారుల వివరాలను వెల్లడిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం నగర పరిధిలో ఉన్న అన్ని సచివాలయాల ఆయా పరిధిలో ఉన్న ఆస్తి, ఖాళీ స్థలముల పన్నుల బకాయిదారుల వివరాలను ప్రకటించే నిమిత్తం నోటీసు బోర్డులలో ఆయా వివరాలు సిబ్బంది అతికించారు.

# బిఆర్ ఆక్స్ఫర్డ్ స్కూల్ లో ఘనంగా...10వ తరగతి విద్యార్థుల " ఫేర్ వెల్ డే వార్షికోత్సవ వేడుకలు..







కందుకూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఫిబ్రవరి 26:- కందుకూరు పట్టణ పరిధిలోని పామూరు రోడ్డు నందుగల బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ పట్టుదలతో చదవాలని, నిర్ణీత లక్ష్యాలను ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్ యమ్. రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, షేక్ .నజీర్,సునీత కనిగిరి కాలేజ్ డైరెక్టర్ పి రాంబాబు స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది- మంత్రి బీసీ



**నివాస్ న్యూస్ ప్రతినిధి** బనగానపల్లె (నంద్యాల): ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మౌజం, ఇమామ్ ల గౌరవ వేతనం కొనసాగించడంపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి అభినందించి, సన్మానించారు. రాష్ట్రంలోని మసీదులలోని ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం కొనసాగిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముస్లిం మైనార్టీ సోదరులు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ ప్రజలంతా గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి అండగా నిలిచి, మా ప్రభుత్వం అధికారం చేపట్టడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ గౌరవ వేతనం నిలిపివేయడంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మొత్తం వేతనం ఇటీవల విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో 5 వేల ఆదాయం లేని మసీదులలోని ఇమామ్‌ల గౌరవ వేతనాన్ని రూ.10వేలు, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల చొప్పున కొనసాగిస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీపై ముస్లిం మైనార్టీల వ్యతిరేకి అంటూ నాడు వైసీపీ దుష్ప్రచారం చేసినప్పటికీ రాష్ట్రంలోని మెజార్టీ ముస్లింలంతా గత ఎన్నికల్లో మా పార్టీకి అండగా నిలిచి చారిత్రాత్మక విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అడుగడుగునా విఘాతం కల్పించి, వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం మైనార్టీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, నాడు ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ పార్టీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పిస్తూ నేడు చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తమ పార్టీ ముందుకు నడుస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇటీవల జరిగిన 2024 ఎన్నికల వరకు ప్రతి ఎన్నికల్లో టీడీపీకి అండగా ముస్లిం మైనార్టీ ప్రజలు నిలబడ్డరన్నారు.ముస్లింలకు పవిత్ర ప్రార్థన స్థలమైన మసీదులకు వచ్చే ప్రజలకు గొప్ప సందేశాన్ని ఇచ్చే మౌజం, ఇమామ్ ల కుటుంబాలు కూడా బాగుండాలనే ఆలోచనతో మా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. వారికి వేరే ఏ విధమైన ఆదాయ వనరులు లేకపోవడంతో మౌజం, ఇమామ్ ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడే పరిస్థితులున్నాయన్నారు.

మౌజం, ఇమామ్ లకు నిలిచిపోయిన గౌరవ వేతనం మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో నేడు 6 నెలలకు సంబంధించి రూ. 45 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే కాకర్ల సురేష్ పై అసత్య ప్రచారాలు తీవ్రంగా ఖండించిన బీసీ ఐక్యత భవన్



కావలి **నివాస్ న్యూస్ ప్రతినిధి**బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పై కొంతమంది దుష్ప్రచారం చేయడం సరి కాదని బిసి ఐక్యత భవన్ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ గురువారం పేర్కొన్నారు. కావలి పట్టణంలో బిసి ఐక్యత భవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండ దండలుగా నిలిచిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పై కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి లేక ప్రజలు అనే ఇబ్బందులకు గురవుతున్న సమయంలో కాకర్ల సురేష్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నియోజవర్గ ప్రజలకు ఎన్నో సేవలు చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకొని అతి చిన్న వయసులోనే శాసనసభ్యుడు ఎన్నికై ప్రజల్లో చెరగని ముద్ర వేసుకొని ప్రజల్లో మంచి పేరు ఉన్న కాకర్ల సురేష్ పై తప్పుడు ప్రచారాన్ని పూర్తిస్థాయిలో బీసీ ఐక్యత భవన్ ఖండిస్తుందని ఆయన తెలిపారు. ఉన్నత విద్య చదువుకొని అమెరికాలో ఉద్యోగ సిరపడి , సొంత నియోజకవర్గానికి ఎంతో సేవ చేయాలని ముందుకొచ్చిన మంచి వ్యక్తిని, ఉదయగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ 5 కోట్లు మంజూరు చేసి కొత్త భవన నిర్మించిన వ్యక్తి, ప్రజల్లో మంచి పేరు ఉన్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ని అవినీతి నిందలు సరికాదని ఆయన అన్నారు

మెట్ట ప్రాంతాన్ని సిరుల గిరి గా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే ధ్యేయం

బలమైన నాయకత్వం కలిగిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

తప్పుడు 'ప్రచారాన్ని అభివృద్ధితో సమాధానం చెబుతాం

మెట్ట ప్రాంతాన్ని వ్యవసాయం మరియు పారిశ్రామిక, పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రజాసేవకు అంకితమై, తమ సొంత నిధులను వెచ్చించి కోట్లాది రూపాయలతో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలను అందించిన దాతలు వారు అని కొనియాడారు. ప్రజాసేవకై రాజకీయాలలోనికి వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై నాయకుల పోద్బలంతో తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన తెలిపారు. నాయకులు కూడా హుందాగా వ్యవహరించాలి గాని పనిగట్టుకొని అసత్య ప్రసారాలు చేయకూడదని హితవు పలికారు. రైతన్నల అభ్యున్నతి కోసం పొన్నుబోయిన చెంచురామయ్య గండిపాలెం రిజర్వాయర్ నుండి కాలువ పూడిక తీత పనులు చేయించి నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని తెలిపారు. అలాగే సోమశిల హై లెవెల్ కెనాల్ ద్వారా జలదంకి కొండాపురం మండలాలకు సాగునీరు అందించారన్నారు. సాగునీరు ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి చెందిన దేశం అమెరికా అని అక్కడ లేనిది మెట్ట ప్రాంతంలో ఏముంది అని అన్నారు. సిరి సంపదలు భోగభాగ్యాలతో తల తూగుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని అభివృద్ధి చేసి ఈ ప్రాంతం సిరిసంపదలతో తల తోగాలన్న సంకల్పంతో ఆయన ముందుకు వెళుతుంటే ఆయనపై నిరాధారమైన ఆరోపణలు చేసి ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని ఈ కుట్రను తిప్పి కొడతామని ఆయన వెనుక బలమైన నాయకత్వం ఉందని ప్రభాకర్ తెలిపారు. ఇకపై మాట్లాడే ముందు ప్రచారం చేసే ముందు ఆలోచించుకొని నిజనిర్ధారణ చేసుకొని మాట్లాడాలని మీడియా ద్వారా ప్రసారం చేయాలని ఇష్టానుసారం చేస్తే ఇకపై సహించేది లేదని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కనుక ఉదయగిరి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని అభివృద్ధి ఆ దిశగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిని వరప్రసాద్, మధు, రామయ్య తదితరులు పాల్గొన్నారు

# చైనాలో ఎంబిబిఎస్.. అలా చేయక తప్పలేదంటున్న హీరోయిన్..!



ప్రొఫెషనల్ గా ఒకటి చేసి సినిమాల మీద ఆసక్తితో వెండితెరకు పరిచయమయ్యే వారు చాలామంది ఉంటారు. ప్రొఫెషనల్ గా ఒకటి చేసి సినిమాల మీద ఆసక్తితో వెండితెరకు పరిచయమయ్యే వారు చాలామంది ఉంటారు. ముఖ్యంగా డాక్టర్ అవుదామని కొందరు యాక్టర్ అవుతారు కానీ ఈమధ్య చాలా మంది డాక్టర్ అయ్యి కూడా యాక్టర్ అవుతున్నారు. హీరోయిన్స్ అంతా ఎక్కువగా డాక్టర్ కోర్స్ చేస్తూ సినిమాల్లోకి వస్తున్నారు. కొందరు రెండిటినీ ఒకేసారి చేస్తున్న వారు ఉన్నారు. మన స్టార్ హీరోయిన్స్ సాయి పల్లవి, శ్రీలీల కూడా ఓ పక్క డాక్టర్ చదువుతూ సినిమాలు చేస్తున్నారు. ఆ స్టార్ హీరో ఛాన్స్ ఇస్తాడా? ఐతే ఈమధ్య తెలుగు సినిమాల్లో తరచు కనిపిస్తున్న ఒక హీరోయిన్ కూడా ఎంబిబిఎస్ చేసి సినిమాల్లోకి ఎంటర్ అయ్యింది. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకునేందుకు ఎలాంటి పాత్రలు వచ్చినా చేస్తూ వస్తుంది కామాక్షి భాస్కర్ల. సినిమా పట్ల ఆమెకు ఉన్న అంకితభావం ఎలాంటిదో ఆమె చేస్తున్న పాత్రలు అందుకు ఆమె తీసుకుంటున్న కేర్ చూస్తే తెలుస్తుంది. పొలిమేర సీరీస్ లతో మెప్పిస్తున్న అమ్మడు వరుస సినిమాలతో బిజీగా ఉంది. కామాక్షి భాస్కర్ల రీసెంట్ గా తన ఎంబిబిఎస్ విషయాలను పంచుకుంది. చైనాలో ఎంబిబిఎస్ చేస్తున్న టైం లో అక్కడ ఏది దొరికితే అది తినేశానని అన్నది కామాక్షి. ఎక్కడికి వెళ్లినా అక్కడ వారు ఏం తింటారో అది తినేయడం అలవాటని. చైనాలో గ్రీనరీ అసలు ఉండదు. కూరగాయలు కూడా దొరకవు. అందుకే అక్కడ జీవులను చంపి తింటారు. ఆ టైం లోనే తనకు తేళ్లు, బొద్దింకలు తినడం అలవాటైందని అన్నారు. ప్రస్తుతం కామాక్షి మ్యాన్షన్ హౌస్ మల్లేష్, పొలిమేర 3 సినిమాల్లో నటిస్తున్నారు. డాక్టర్ గా ప్రొఫెషనల్ కోర్స్ చేసినా కూడా సినిమాల మీద ఆసక్తితో టాలీవుడ్ వచ్చి ఇక్కడ తన దాకా వస్తున్న ప్రతి పాత్రలు చేస్తూ వస్తుంది. ఐతే ఎలాంటి పాత్ర అయినా తెర మీద తన ప్రతిభ చాటడమే ముఖ్యం అనిపించేలా చేస్తున్న కామాక్షి రానున్న రోజుల్లో మరిన్ని సర్ ప్రైజింగ్ రోల్స్ చేసి అలరించాలని చూస్తుంది. ఇలాంటి పాత్ర అయితేనే చేస్తా అని కండీషన్స్ ఏమి లేకుండా ఇచ్చిన పాత్రతో ప్రేక్షకులను మెప్పిస్తున్న కామాక్షికి కచ్చితంగా త్వరలోనే కెరీర్ టర్న్ తిప్పే రోల్స్ పడతాయని ఆడియన్స్ చెబుతున్నారు.

# ప్రభాస్ లుక్ టెస్ట్... ఫలితం ఇదే!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చాలా సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నాయి. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చాలా సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ఏడాదిలో మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమా విడుదల కానుంది. సమ్మర్ చివరి వరకు రాజాసాబ్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఫౌజీ సినిమాను సైతం ఇదే ఏడాది చివరి వరకు విడుదల చేయాలని భావిస్తున్నారు. వచ్చే ఏడాది సైతం ప్రభాస్ సినిమాలు లైన్‌గా విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. స్పిరిట్, కల్కి 2, సలార్ 2 సినిమాల షూటింగ్స్ చేయాల్సి ఉండగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమాకు ప్రభాస్ ఓకే చెప్పాడు. మోక్షజ్ఞ సినిమాను క్యాన్సల్ చేసుకున్న ప్రశాంత్ వర్మ తన తదుపరి సినిమాను ప్రభాస్‌తో కన్ఫర్మ్ చేశాడని టాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. జై హనుమాన్ సినిమా ముగింపు దశకు వచ్చింది. వచ్చే ఏడాదిలో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో ప్రభాస్‌తో సినిమాకు సైతం ప్రశాంత్ వర్మ రెడీ అవుతున్నాడు. ఇటీవల సినిమా కోసం ప్రభాస్ లుక్ టెస్ట్‌కి హాజరు అయ్యాడు. సాధారణంగా ప్రభాస్ వంటి స్టార్ హీరో లుక్ టెస్ట్‌కి హాజరు కావాల్సిన అవసరం లేదు. కానీ విభిన్నమైన గెటప్‌లో కనిపించాల్సి వస్తే అప్పుడు లుక్ టెస్ట్ తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. రెండు మూడు వేరియేషన్స్‌లో లుక్ టెస్ట్ చేస్తారు. ప్రశాంత్ వర్మ సినిమా కోసం ప్రభాస్ లుక్ టెస్ట్ పూర్తి అయింది. ఒక లుక్‌ను ఫైనల్ చేశారు. ప్రభాస్ ఆ పాత్రకు సెట్ అవుతాడు అనే నమ్మకం ప్రశాంత్ వర్మకు కలిగిందట. అందుకే తదుపరి స్టెప్‌కి రెడీ అవుతున్నారు. హంబులే నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించబోతుందని తెలుస్తోంది. ప్రభాస్‌తో సలార్ సినిమాను నిర్మించిన ఈ నిర్మాణ సంస్థ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో భారీ బడ్జెట్ సినిమాకు రెడీ అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రభాస్, ప్రశాంత్ వర్మ కాంబో మూవీ గురించి సోషల్ మీడియాలో, సినీ సర్కిల్స్‌లో రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా కథను మొదట రణ్వీర్ సింగ్‌కు ప్రశాంత్ వర్మ చెప్పాడట. పుకార్లపై దర్శకుడి ప్రకటన! గత ఏడాదిలో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రణ్వీర్ సింగ్ సినిమా చర్చలు జరిగాయి. అధికారికంగా ప్రకటన వచ్చే సమయంలో కొన్ని విభేదాల కారణంగా ప్రాజెక్ట్‌ను పక్కకు పెట్టాల్సి వచ్చింది. కారణం ఏంటి అనేది ఏ ఒక్కరూ చెప్పలేదు. కానీ ప్రశాంత్ వర్మ అదే కథను ఇప్పుడు ప్రభాస్‌కి చెప్పి ఒప్పించారని, రాక్షస్ టైటిల్‌తో ఈ సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అధికారికంగా ఈ సినిమా గురించి క్లారిటీ రావాల్సి ఉంది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న బిజీ కారణంగా వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా ఉండే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు ప్రశాంత్ వర్మ సైతం 'జై హనుమాన్' షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. కనుక వీరి కాంబో మూవీ లుక్ టెస్ట్ పాస్ అయినా పట్టాలు ఎక్కడానికి సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

# రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న కుబేర

విజనరీ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న సినిమా కుబేర. ప్రస్తుతం టాలీవుడ్ లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్టుల్లో కుబేర కూడా ఒకటి. ఈ చిత్రాన్ని జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ధనుష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తుండగా, రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తుంది. బాలీవుడ్ లో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జిమ్ సర్బ్ కుబేరలో ప్రత్యేక పాత్రలో కనిపించనున్నాడు.

**నివాస్ న్యూస్ సినిమా**




నభానటేష్ హాట్ ఇన్ వైట్